# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.09.11.2024.**

**<u>భవాని దీక్షల సందర్భంగా టెంపుల్ మరియు పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.</u>**

ది.11.11.2024 తేదీ నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల కార్యక్రమం ది.25.12.2024 తేదీన జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి ఇరుముళ్లను (దీక్షా విరమణ) సమర్పించుకోవడానికి విజయవాడ వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు.

ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ గారు టెంపుల్ అధికారులు మరియు ఇతర పోలీస్ అధికారులతో పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమీక్షా సమావేశంలో ది.11.11.2024 తేదీ నుండి ది.15.11.2024 తేదీ వరకు భవాని దీక్ష మాల ధారణకు చేయు ఏర్పాట్ల గురించి, ది.14.12.2024 తేదీన కలశజ్యోతి మహొూత్సవ ఏర్పాట్ల గురించి మరియు అత్యంత కీలకమైన ది.21.12.2024 తేదీ నుండి ది.25.12.2024 తేదీ వరకు భవాని దీక్ష విరమణ లకు చేయి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, క్యూలైన్లలో రద్ది, స్నానఘాట్ల వద్ద రద్దీ, ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించి భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా మరియు గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కూలంకషంగా చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు, డి.సి.పి.లు గౌతమి షాలి ఐ.పి.ఎస్.గారు, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, కృష్ణ మూర్తి నాయుడు గారు, ఎస్.వి.డి.ప్రసాద్ గారు, టెంపుల్ ఈవో కేఎస్ రామారావు గారు,ఎ.డి.సి.పి.లు జి.రామకృష్ణ గారు, ఏవి ఎల్ ప్రసన్నకుమార్ గారు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు, టెంపుల్ అధికారులు మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *